# పాఠము 3: క్రీస్తునందలి ఏకత్వము

## A. సంఘములో వర్గభావము (Cliques) అనే సమస్య

1. 1 కొరింథీయులకు 1:10 కొరింథు క్రైస్తవులకు వ్రాసిన తన పత్రిక ప్రారంభములో పౌలు ఏ విజ్ఞాపన చేయుచున్నాడు?
2. విశ్వాసుల మధ్య ఏకత్వమును, సమ్మతిని కలిగియుండుమని పౌలు ఎందుకు విజ్ఞాపన చేసెను? 1 కొరింథీయులకు 1:12-13
3. సంఘములలో వర్గములు సులభముగా ఏర్పడి, విభేదములను మరియు కలహములను కలుగజేయుటకు కారణమేమి?
4. యేసుక్రీస్తు యొక్క శుభవార్తను ఇతరులతో పంచుకొనుచున్న క్రైస్తవులకు విభేదములు మరియు కలహములు ఎందుకు అత్యంత హానికరమైనవి? యోహాను 13:35; యోహాను 17:21-23
5. వర్గము (Clique) మరియు ఆరోగ్యకరమైన చిన్న సంఘము (Small Group) మధ్యనున్న భేదమేమి?

## B. సంపూర్ణముగా ఐక్యపరచబడుట

1. 1 కొరింథీయులకు 1:10 అపరిపూర్ణులైన మనుష్యులు సంపూర్ణముగా ఏకముగా కలిసియుండుట ఎట్లు సాధ్యము? 1 కొరింథీయులకు 1:4-9; కొలొస్సయులకు 3:12-14; రోమీయులకు 5:5
2. "ఒకే మనస్సు కలిగియుండుట" అనగా ఏమిటి? ఫిలిప్పీయులకు 2:1-8
3. అభిప్రాయ భేదములు ఉన్నప్పటికిని ఒకే మనస్సుతో ఏకముగా ఉండుట ఎట్లు సాధ్యము?

## C. ఆత్మీయ పరిణతిలో వృద్ధిచెందుట

1. 1 కొరింథీయులకు 3:1-2 కొరింథు విశ్వాసుల ఆత్మీయ పరిణతిని పౌలు ఎట్లు వర్ణించుచున్నాడు?
2. వారి ఆత్మీయ అపరిపక్వత ఏ విధముగా బయలుపరచబడెను? 1 కొరింథీయులకు 3:3-4
3. క్రైస్తవులు ఆత్మీయ పరిణతిలో వృద్ధిచెందుచున్నారనే దానికి ఏది సూచన? 1 కొరింథీయులకు 2:12-16
4. మీ ఆత్మీయ పరిణతికి ఎదుగుదల కలుగునట్లు మీకు సహాయము చేసినవారు ఎవరు?

## D. క్రీస్తు సేవకులుగా నాయకత్వము వహించుట

1. 1 కొరింథీయులకు 4:1-2
2. సేవక నాయకత్వమునందు ఆయన మాదిరిని అనుసరించవలెనని మనకు జ్ఞాపకము చేయు యేసు బోధ ఏది? మార్కు 10:42-45
3. "క్రీస్తు రహస్యములకు గృహనిర్వాహకులుగా ఉండుట" అనగా ఏమిటి?
4. క్రీస్తు సేవకులకు శ్రమ అనుభవించుట తప్పనిసరి అనుభవమా? 1 కొరింథీయులకు 4:9-13; యోహాను 15:18-21; మత్తయి 5:11-12
5. 1 కొరింథీయులకు 4:16లో పౌలు చేసిన ఆహ్వానమును గూర్చి మీ అభిప్రాయమేమి? (1 కొరింథీయులకు 11:1 కూడా చూడండి.)
6. మనలో ప్రతి ఒక్కరికిని ప్రభావము చూపు ఒక పరిధి కలదు. మీ జీవితమును ఆదర్శముగా చూచుచున్నవారు ఎవరు?
7. ఎంత ప్రతిభావంతులైనను, ఆకర్షణీయమైన నాయకులైనను, వారిపై దృష్టి నిలుపుటకంటె యేసుక్రీస్తుపైనే మన దృష్టిని నిలుపుకొనుట ఎందుకు శ్రేష్ఠము?
8. మన ప్రభావ పరిధిలో విశ్వాసపాత్రులైన ఆదర్శములుగాను, విశ్వాసపాత్రులైన గృహనిర్వాహకులుగాను ఉండునట్లు మనకు ఏ విధముగా నిశ్చయము కలుగును?